




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 27 ఏప్రిల్ 2025 - పేజీలు 8

# దాచేపల్లిలో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా..!


- భయం లేకుండా బియ్యం దందా - !
- దాచేపల్లిలో అద్దూ అదుపు లేని రేషన్ మాఫియా ఆగడాలు.
- కూటమి  నేతల కనుసన్నల్లోనే దాచేపల్లిలో అక్రమాలు!
- యథేచ్ఛగా రేషన్ బియ్యం అక్రమ రవాణా సాగిస్తున్న మాఫియా
- అక్రమార్కులు తెలిసినా నోరెత్తని మండల రెవెన్యూ, పౌర సరఫరా అధికారులు
- బియ్యం మాఫియాకు నకరికల్లు అడ్డా..!

బియ్యం మాఫియా రేపటి  కథనం..
గుట్టు చప్పుడు కాకుండా రేషన్ బియ్యం బొక్కేస్తున్నారు...!
మాచవరంలో రేషన్ అక్రమ రవాణాలో అతనిదే హవా..!

రేషన్ బియ్యం స్మగ్లింగ్' పల్నాడు జిల్లాలో మూడు పూలు ఆరు కాయలుగా సాగిపోతోంది.ఆయా మండలాల్లో రెవెన్యూ, సరఫరాలు, రేషన్ డీలర్లు, బియ్యం మాఫియా కు పాల్పడుతున్న అక్రమార్కులకు వంగి ,వంగి దండాలు పెడుతున్నారే తప్ప  దండించేందుకు సాహసం చేయటం లేదు. ఈ అక్రమార్కుల వెనుక ఉన్న బడా నేతలు ఎవరో తెలిసి కూడా విని ,విననట్లు పోతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గురజాల నియోజకవర్గం లోని దాచేపల్లి రేషన్ మాఫియాకు అడ్డగా నిలిచింది. ఈ మండలంలో రేషన్ డీలర్లు, సివిల్ సప్లై, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది మాఫియా నేతలతో చేతులు కలిపినట్టు తెలుస్తోంది. గతంలో ఉన్న వైసీపీ నేతలను మించి వీళ్ళు బియ్యం అక్రమ పాల్పడుతున్నారు. రేషన్ బండ్ల వెంట వెళుతూ కార్డుదారుల దగ్గర నుంచి బియ్యం కొంతమంది కొనుగోలు చేస్తుండగా, మరికొందరు డీలర్లు తమకు ఎదురేలేదు అంటూ నేరుగా గోడౌన్ నుంచి వచ్చిన బియ్యాన్ని సగం వరకు మాఫియా నేతలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దాచేపల్లి మండలంలో అన్ని గ్రామాల్లో ఈ మాఫియాను పూర్తిగా విస్తరించారు. ఒక ప్రక్కసీఎం,, స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం, పౌరసరఫరాల మంత్రి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా, సరైన దండన లేకపోవడంతో దాచేపల్లి మండలంలో కూటమి నేతల్లో కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులు నకరికల్లు మండల కేంద్రాన్ని రేషన్ మాఫియా రాజధానిగా మార్చి తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరం, నకరికల్లు ప్రాంతాల నుండి బియ్యం పెద్ద ఎత్తున నకరికల్లు అడ్డాకి చేరి అక్కడి నుంచి   పోర్ట్ కు ఎగుమతి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు వైసీపీ నేతలపైనే మాఫియా ముద్ర పడగా, కూటమి ప్రభుత్వ హయాంలో అధికార తెదేపా నేతలపై ఈ ముద్ర పడింది. ప్రజలు దొందూ దొందే అని వ్యాఖ్యానిస్తున్నారు..  దాచేపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుంచి అర్ధరాత్రి వాహనాల్లో బియ్యం తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ దందాలో ముగ్గురు తెదేపా నేతల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు బియ్యం అక్రమ రవాణా వ్యవహారం సంచలనంగా మారింది..

పిడుగురాళ్ల /దాచేపల్లి, మేజర్ న్యూస్


3 లో




## ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సచివాలయం వద్ద
# అధికారుల సమీక్ష



- రూ. లక్ష కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన
- వేగవంతంగా ఏర్పాట్లకు ఆదేశం
- 4 కి. మీ పొడవునా ప్రధాని రోడ్ షో



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మే 2వ తేదీన అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు అమరావతి రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడి పర్యటన ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర సచివాలయం వెనుక ఏర్పాటు చేస్తున్న సభా వేదిక ప్రాంగణంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ నోడలు అధికారి వీరపాండ్యన్ సంబంధిత నోడలు అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈసందర్భంగా వీరపాండ్యన్ మాట్లాడుతూ వివిధ టాస్కులు కేటాయించిన అధికారులు ఆయా పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. టెంటటివ్ కార్యక్రమం ప్రకారం ప్రధాని మోడి మే 2న మధ్యాహ్నం 3గం.లకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని అక్కడ నుండి హెలికాప్టర్లో రాష్ట్ర సచివాలయానికి చేరుకుని 1.4కి.మీల మేర రోడు? షో ద్వారా సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. తదుపరి సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునః ప్రారంభానికి శంఖుస్థాపనతో పాటు పలు అభివృద్ధి పనులకు ప్రధాన మంత్రి ప్రారంభోత్సవం చేయనున్నట్లు చెప్పారు. సభ అనంతరం సా.5.గం.లకు సభా ప్రాంగణం నుండి హెలీకాప్టర్లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీ బయలు దేరుతారని చెప్పారు. ప్రధాని సభకు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ప్రముఖులు చేరుకునేలా 8 రూట్లను సిద్ధం చేయడం జరుగుతోందని, వాహనాలు పార్కింగ్ కోసం 9 పార్కింగ్ స్థలాలను


మిగతా 3వ పేజీలో

## పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

**ఎమ్మెల్యే గళ్ళా మాధవి**




**గుంటూరు, మేజర్ న్యూస్ :** భారతదేశంలో అమాయకపు ప్రజల పై పాకిస్తాన్ ముష్కరులు సాగించిన దమనకాండకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు. శనివారం నాడు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుండి పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదులు దాడులకు వ్యతిరేకంగా, చనిపోయిన వారి శాంతి కలగాలని కోరుతూ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ దేగల ప్రభాకర్, మన్నవ మోహన కృష్ణ, కోవెలమూడి రవీంద్ర మరియు పార్టీ టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నాను. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించాము. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కలిసి పోరాడుదాం, దేశం నుంచి ఉగ్రవాద భూతాన్ని తరిమి కొడదామని పిలుపునిస్తున్నాను. విద్వేషాలు రెచ్చకొట్టి ఉగ్రవాద దాడులకు పాల్పడే వారిపై భారత దేశం కఠిన చర్యలు తీసుకుంటుంది. ఉగ్రవాద దాడులలో మృతి చెందిన వారి కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉంటుంది. ఉగ్రవాద దాడులకు పాల్పడిన ప్రేరేపించే దేశాలకు భారత దేశం నుంచి తీవ్ర ప్రతిఘటన అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు. మత విద్వేషాలు రెచ్చకొట్టి లబ్దిపొందాలని చూసే ఉగ్రవాదసంస్థలకు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని దేగల ప్రభాకర్, మన్నవ మోహన కృష్ణ, కోవెలమూడి రవీంద్రలు హెచ్చరించారు.

## పార్టీ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేయాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలిలో పార్టీ కమిటీల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని శాసన మండలి సభ్యులు, తెనాలి టిడిపి ఇంచార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సాధికార సారథులు, బూత్ కన్వీనర్లు , యూనిట్, క్లస్టర్ ఇంచార్జీలు అదేవిధంగా గ్రామ,వార్డు కమిటీలను పూర్తి చేయాలని సూచించారు. ఈ కమిటీలను మహానాడు లోపు పూర్తి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపిచ్చారు. కార్యక్రమంలో పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కేశన కోటేశ్వరరావు,వంగా సాంబి రెడ్డి, ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రహిత నగరమే లక్ష్యం

**గార్బేజ్ ట్రాన్సిట్ స్టేషన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తూర్పు నియోజకవర్గంలో గార్బేజ్ ట్రాన్సిట్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పొన్నూరు రోడ్డులో డంపింగ్ యార్డ్ వద్ద రూ. 3.60 కోట్లతో గార్బేజ్ ట్రాన్సిట్ స్టేషన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే నసీర్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు నగరంలో ప్రతి రోజూ 160 మెట్రిక్ టన్నుల చెత్త సేకరిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు గార్బేజ్ స్టేషన్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. గార్బేజ్ స్టేషన్లు లేకపోవడంతో నగరం లోని ప్రధాన కూడళ్లలో చెత్త వేసేవారని చెప్పారు. ఇకపై ఇలాంటి ఇబ్బందులు తొలగించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే గార్బేజ్ ట్రాన్సిట్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి యంత్ర



పరికరాలు వచ్చాయని, సివిల్ ఇంజనీరింగ్ వర్క్స్ పూర్తయ్యాయని వివరించారు. ప్రజలకు ఎలాంటి హాని లేకుండా, ఆరోగ్యశాఖ సమస్యలు రాకుండా ఈ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పించిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర లక్ష్యంలో భాగంగా ముందడుగు వేశామని తెలిపారు. 16వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న ఈ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

# గుంటూరు తూర్పులో అభివృద్ధోదయం

- ఉదయాన్నే వార్డుల పర్యటనకు ఎమ్మెల్యే నసీర్ శ్రీకారం
- ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే


**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నసీర్ రూపంలో అభివృద్ధోదయం కలుగుతోంది. గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే నసీర్ ప్రతి రోజూ ఉదయాన్నే వార్డు పర్యటనలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శనివారం ఐపీడీ కాలనీ, చంద్రబాబు నాయుడు కాలనీ, సాయికృష్ణ నగర్, బావాజీనగర్ ప్రాంతాల్లో మోటారు బైక్ పై పర్యటించారు. ఇప్పటి వరకు ఆయా ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలిచ్చారు. అనంతరం కాలిబాటన ప్రతి వీధిలోనూ పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మురుగు కాలవల పరిస్థితి, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా వంటి లోపాలపై ప్రజల నుంచే వివరాలు సేకరించారు. ఏ చిన్న సమస్య వచ్చినా తాను 24/7



అందుబాటులో ఉంటారని, నేరుగా తనను సంప్రదించవచ్చని సూచించారు. సత్వరమే పరిష్కరించే సమస్యలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్థానిక సంస్థల నిధుల సహకారంతో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. వీటితోపాటు పార్కులు, వాకింగ్ ట్రాక్ ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సూర్య శీను, మాజీ కార్పొరేటర్ గురవయ్య, , మల్లంపూడి శ్రీనివాస్, రాథం శెట్టి జగన్, పుట్ట గండి వెంకటేశ్వర్లు, పాటిబండ్ల శ్రీనివాసరావు,గోగినేని హరి, కోటేశ్వరరావు, మస్తాన్ వలి,చెన్నూపాటి రాజశేఖర్ మీరావలి, సూరం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని నిర్మాణానికి భూములను త్యాగం చేసిన రైతులను గౌరవిద్దాం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మే నెల రెండో తేదీన రాజధాని నిర్మాణానికి భూమి ఇచ్చిన రైతులకు ప్రధాని చేతుల మీదుగా సన్మానం చేసే కార్యక్రమం అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ సభ ఏర్పాట్లను అధికారులతో కలిసి శనివారం సాయంత్రం మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. రెండో తారీకు మోడీ సభకు నాలుగు లక్షల నుండి ఆరు లక్షల వరకు ఐదు ఆరు జిల్లాల నుండి రావడానికి ప్రజలు ఆసక్తి వ్యక్తం అని అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఎల్లుండి ఎస్పీబీ సిబ్బంది వచ్చి ప్రదేశాన్ని పరిశీలించిన తర్వాత ఇంకా ఏమైనా ఏర్పాట్లు కావాలేమో పునర్ పరిశీలిస్తాం అన్నారు. అవసరమైనంతవరకు వరకు సీడ్ యాక్సెస్ రోడ్డు ని పూర్తిగా ఉపయోగించుకొని ఆరోజు అవసరమైతే వెస్టర్న్ బైపాస్ రోడ్డుని కూడా ఉపయోగించుకోవాలని చూస్తున్నాము అన్నారు. ట్రాన్స్పోర్ట్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఆ రోజు ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఉండేలా సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సి ఆర్ డి ఏ అధికారులు ఇతర అధికారులు పలు సూచనలు ఇచ్చారు.,రాజధాని రైతులను ఒక ముగ్గురిని డయాస్ మీదకి ఆహ్వానించి వారిని గౌరవించడం జరుగుతుంది. అదేవిధంగా

**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

స్క్రీన్ మీద రైతులు చేసిన త్యాగాలను బట్టి ఒక షార్ట్ ఫిలిం ప్రదర్శించడం జరుగుతుందన్నారు. రాజధానులు భూమి ఇచ్చిన రైతులకు ప్రధాని చేతుల మీదుగా సన్మానం చేసే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే సభావేదిక వద్దకు వెళ్లేందుకు అవసరమైన రోడ్ల ను మంత్రి పరిశీలించారు. సుమారు రెండు గంటల పాటు సుడిగాలి పర్యటన చేశారు. ప్రధాని మోదీ పాల్గొనే సభా వేదిక వద్దకు ప్రజలు చేరుకునేలా 8 మార్గాలను సిద్ధం చేస్తున్నారు. రాజధాని అమరావతి పునర్మిర్మాణ పనుల ప్రారంభానికి శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా అమరావతి పనులు రీలాంచ్ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మే రెండో తేదీన ప్రధాని మోడీ అమరావతికి రానున్నారు. ప్రధాని పర్యటన విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. ప్రధాని సభకు వచ్చే వాహనాల కోసం మొత్తం 11 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటుచేస్తున్నారని మొత్తం 8 రోడ్ల ద్వారా సభా వేదిక వద్దకు చేరుకోవచ్చున్నారు.

# దాచేపల్లిలో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా..!

**పిడుగురాళ్ళ / దాచేపల్లి, మేజర్ న్యూస్**

ఓ వైపు చౌక బియ్యం అక్రమ రవాణాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నా పల్నాడు జిల్లాలో పాతాళం వరకు పాతుకుపోయిన మాఫియా మాత్రం అసలు లెక్కచేయడం లేదు. రేషన్ మిల్లుల్లో అక్రమంగా ఉంచిన బియ్యం నిల్వలను అధికారుల కళ్ళ ముందే బోర్డర్ దాటించేస్తున్నారు. ఈ వ్యవహారం దాచేపల్లి, పొందుగల వద్ద ఉన్న చెక్ పోస్ట్ అధికారులకు తెలిసినా మౌనం వహిస్తున్నారు. ఇదిలా ఉండగా కాకినాడ పోర్టులో బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో రూటు మార్చిన బియ్యం దొంగలు విశాఖ , కృష్ణపట్నం పోర్టులను అడ్డాగా మార్చుకున్నారు. నరసరావుపేట, నకరికల్లు ప్రాంతాల్లో ఈ బియ్యాన్ని అక్రమార్కులు నిలువ చేస్తున్నట్టు తెలుస్తోంది దాచేపల్లి నుండి పిడుగురాళ్ళ, మీదుగా నకరికల్లుకు ఈ అక్రమ బియ్యం రాత్రివేళ చేరుతున్నట్లు సమాచారం.



**ఇతర రాష్ట్రాలు, విదేశాలకు ఎగుమతి**

రేషన్ బియ్యం అక్రమ రవాణాను వ్యవస్థీకృత నేరంగా పరిగణిస్తామని ప్రభుత్వం హెచ్చరిస్తున్నా అక్రమార్కులు ఏమాత్రం బెదరడం లేదు. గత ప్రభుత్వంలో గ్రీన్ ఛానల్ పేరుతో పాతుకుపోయిన వైఎస్సార్సీపీ నేతలను ఇప్పుడున్న కూటమినేతలు ఆదర్శంగా తీసుకున్నట్లు ఉంది... బియ్యం మాఫియాలో అనుభవం ఉన్న కొంతమంది వైసిపి ద్వితీయ శ్రేణి నేతలు మాఫియాను ముందుండి నడిపిస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. ఇప్పటికే అనేక చోట్ల రేషన్ బియ్యం సీజ్ చేస్తున్నా లెక్కచేయకుండా టన్నుల కొద్దీ బియ్యాన్ని మిల్లుల్లో నిల్వచేస్తున్నారు. స్థానిక నేతలు, అధికారులకు ఎంతోకొంత ముట్టజెప్పి బియ్యాన్ని ఇతర రాష్ట్రాలు, విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

గత మూడు నెలల క్రితం పౌరసరఫరాల మంత్రి పల్నాడు, గుంటూరు జిల్లాల్లోనూ మిల్లుల్లో పరిశీలించగా భారీగా చౌకబియ్యం పట్టుబడిన విషయం తెలిసిందే. ఆ బియ్యం మూలాలు ఎక్కడివి? ఎక్కడి తరలిస్తున్నారు అనే విషయం ఇప్పటికీ బయటకు రాలేదు. అయితే దాచేపల్లి, పిడుగురాళ్ల, మాచవరం, నకరికల్లు తదితర ప్రాంతాల నుంచి ఇక్కడికి బియ్యం వస్తున్నట్లు చెబుతున్నారు. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరం నుండి వచ్చిన బియ్యాన్ని ఇక్కడ ఉన్న రైస్ మిల్లులలో రీసైకిలింగ్ చేయటం ఇక్కడి బియ్యాన్ని మహారాష్ట్రతో పాటు వివిధ రాష్ట్రాలకు అక్రమ రవాణా, చేసి అక్కడ రీసైక్లింగ్ చేస్తున్నట్లు తెలిసింది. గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేసిన విజిలెన్స్ బృందాలూ ఈసారి సక్రమంగా పనిచేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

**రీసైక్లింగ్ చేసి సరఫరా :**

దాచేపల్లి, పిడుగురాళ్ల, మాచవరం, నకరికల్లు ప్రాంతాల్లో పేదల నుంచి కొనుగోలు చేసే రేషన్ బియ్యాన్ని రీ సైక్లింగ్ చేసి కస్టమ్ మిల్ల్ రైస్ – సీఎంఆర్ కింద మళ్లీ పౌరసరఫరాల శాఖకే విక్రయించి ఈ ప్రాంతంలోని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. మిల్లుల్లో విద్యుత్తు వాడకం వివరాలను పరిశీలిస్తే అక్కడ మిల్లింగ్ జరిగిందో లేదో తెలుస్తుంది. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సీఎంఆర్‌కు ఇచ్చేటప్పుడే ప్రతి నెలా విద్యుత్తు వాడకం వివరాలు సమర్పించాలన్న నిబంధన పెడితే రైతుల ధాన్యాన్ని మర పట్టించి ఇస్తున్నారా? రీసైక్లింగ్ చేసిన బియ్యాన్ని సరఫరా చేస్తున్నారా అన్నది తెలుస్తుంది. అయితే అధికారులు ఇందుకు అంగీకరించడం లేదు. తమకు సహకరించే రైస్‌మిల్లర్లు ఎలాంటి బియ్యం పంపినా, నిబంధనల మేరకు ఉన్నాయంటూ సేకరిస్తున్నారు. కమీషన్లు ఇవ్వకపోతే బియ్యం బాగోలేవంటూ మిల్లర్లను వేధించడం వారి బ్యాంకు గ్యారంటీలు మినహాయించుకుని ముప్పుతిప్పలు పెడుతున్నారన్న విమర్శలున్నాయి. దాచేపల్లి, పిడుగురాళ్ల ప్రాంతం నుండి రేషన్ బియ్యంతో వస్తున్న వాహనాలు ఎక్కడైనా పట్టుబడితే అధికార పార్టీ ప్రజాప్రతినిధుల సిఫార్సులతో సంబంధిత వాహనాలను పోలీసులు వెంటనే వదిలేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఈ అక్రమాలపై 6–ఏ కేసులు మాత్రమే కావడంతో మాఫియాకు భయం లేకుండాపోయింది. అక్రమార్కులకు సహకరిస్తున్న ప్రభుత్వ యంత్రాంగంపైనా ఎలాంటి కేసులూ నమోదు కావడం లేదు. అక్రమ రేషన్ బియ్యం మాఫియా వెనుక ఎవరి హస్తం ఉందో వారి పేర్లు, వివరాలు, వాళ్ల రాజకీయ జాతకం తెలిసినా అధికారులు నోరు మెదపడం లేదు... సిట్ పరిధిని విస్తరిస్తే పల్నాడు జిల్లాలో బియ్యం అక్రమాలకు చెక్ పడే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.

# జంతు సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి

## ప్రపంచ పశువైద్య దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజల జీవన విధానంలో భాగమైన జంతువులకు అత్యున్నత స్థాయి సంరక్షణను అందించటంలో పశువైద్యులతో పాటు, ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలిపారు. శనివారం స్థానిక కొత్తపేట లోని జిల్లా పశువైద్యశాలలో జరిగిన ప్రపంచ పశువైద్య దినోత్సవం %-% 2025 లో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం ప్రజల ఆరోగ్యంతో అనుసంధానమై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని, మా నాన్నగారు కూడా వెటర్నరీ డాక్టర్ గా మధురై పరిసర ప్రాంతంలో సేవలు అందించారని, మేము ఎక్కడ పర్యటించిన ఆ ప్రదేశంలో కూడా పశు వైద్యశాలల గురించి పశువైద్య సేవల గురించి విచారించి మమ్మల్ని కూడా పశు వైద్యశాలకు తీసుకుని వెళ్లే వారని, పశువైద్యంతో మా కుటుంబానికి ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. ఇక్కడ కూడా పశువైద్య సేవలు బాగా జరుగుతున్నాయని కొనియాడారు. ఇటీవల ఒక ఆవుకు రోడ్డు ప్రమాదం లో కాలు విరిగినప్పుడు హైకోర్టు న్యాయమూర్తి గారు చూసి జిల్లా సంయుక్త సంచాలకుల వారికి సమాచారం చేరవేసిన వెంటనే దానికి శస్త్ర చికిత్స చేయించి సరిచేసి యథావిధిగా నడిచే విధంగా మెరుగైన వైద్యసేవలు అందించినందుకు అభినందిస్తున్నా నన్నారు. గ్రామంలో పశుసంపద వల్ల ప్రజలు జీవనోపాధి మెరుగు పడుతుందని, పట్టణాలలో పెంపుడు జంతువులు పెంపకం పట్ల కూడా ఇష్టాన్ని చూపుతున్నారన్నారు. వన్యప్రాణులతో పాటు సమాజంలో ప్రజలతో జీవిస్తున్న జంతువుల సంరక్షణ పై శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం





ఉందన్నారు. సమాజంలో పెంపుడు జంతువులతో పాటు వీధీ కుక్కలు, పిల్లుల సంరక్షణకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలన్నారు. ప్రభుత్వ పశు వైద్యశాలల్లో జంతువులకు నాణ్యమైన వైద్యసేవలను అందిస్తున్నారన్నారు. జంతువుల ఆరోగ్య సంరక్షణలో నిరంతరం కృషి చేస్తున్న పశు వైద్యులకు, వెటర్నీ పారమెడికల్ సిబ్బందికి, జంతు ప్రేమికులకు, స్వచ్ఛంద సేవ సంస్థలకు అంతర్జాతీయ పశువైద్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. జిల్లా సంయుక్త సంచాలకులు డాక్టర్. ఒ.నరసింహారావు మాట్లాడుతూ ప్రపంచ పశు వైద్య దినోత్సం 2025 ను “పశు ఆరోగ్యం – ఒక బృందం” అనే థీమ్ తో జరుపుకుంటు న్నామన్నారు. జంతువులకు అత్యున్నత స్థాయి సంరక్షణ, నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించటానికి పశు వైద్య బృందాలు, నిపుణులు కలిసి పనిచేయాలన్నదే ఈ థీమ్ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. అన్ని తరగతుల వారికి కలుపుకొని ప్రజలు అవసరాలైన మాంసము, గుడ్లు మరియు పాల ఉత్పత్తుల్లో పశువైద్యులు అందరు ప్రముఖ భూమిక పోషించి మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరారు. నూతన పశువైద్యశాల భవనాలకు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ గారు 14 లక్షల రూపాయలను కార్పోరేట్ సోషల్ రెస్పోన్సిబిలిటీ ద్వారా మంజూరు చేయడం గుంటూరు జిల్లా పశు వైద్యులందరికీ ఆనందదాయకమని అన్నారు. ప్రభుత్వ పశు వైద్యశాలలో నూతన భవనాల నిర్మాణానికి సీఎస్ఆర్ నిధులు ద్వారా రూ. 14 లక్షలు కేటాయించినదుకు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీని పశువైద్యశాలలోని వైద్యులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ప్రపంచ పశు వైద్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో విజేతలు అయిన వారికి బహుమతులు పంపిణీ చేసి, వివిధ రంగాలలో నిష్ణాతులైన విశ్రాంత పశు వైద్యులు డాక్టర్. డి. రజనీకాంత్ మరియు డాక్టర్.ఆర్. లక్ష్మీ ప్రసాద్ లను ఘనంగా సత్కరించారు. అనంతరం “ఒన్ హెల్త్” ఉద్దేశం , పశు వ్యాదుల పై సాంకేతిక సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ కె.వి.వి. సత్యనారాయణ గారు, డాక్టర్. యామ్. రత్నజ్యోతి గారు, రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ వై. ఈశ్వర్ రెడ్డి, జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యమ్ వెంకటేశ్వర్లు, ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్.కె. సాంబశివరావు మరియు జిల్లా పశు వైద్య వైద్యులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిఖరాలు పోస్టర్ ఆవిష్కరణ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే “వేసవి విజ్ఞాన శిఖరాలు”పోస్టర్లు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో ఈనెల :28 నుండి 40 రోజు లు పాటు వేసవి విజ్ఞాన శిఖరాలు నిర్వహిస్తామన్నారు..ఈ వేసవి విజ్ఞాన శిఖరాలు ఉదయం :8: గంటలకు నుండి 11: గంటల వరకు జరుగుతాయి. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను పంపి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రంథాలయాల్లో కథలు చదివి వినిపించడం, పుస్తకాలు చదవడం, పుస్తక సమీక్షలు, కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్/ డ్రాయింగ్/ పెయింటింగ్/ పేపర్ క్రాఫ్ట్/ డ్యాన్స్ / పప్పెట్ మేకింగ్/చెస్/ క్యారమ్స్/క్విజ్/జికె, ఇతర అంశాలు నేర్పిస్తారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ, ఉపగ్రంథపాలకురాలు కె.ఝాన్సీ లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ యం.సీతారామయ్య, లైబ్రేరియన్స్ కె.చిన్నపరెడ్డి, యన్.నాగిరెడ్డి, బ్రహ్మయ్య, రాజేష్, విజయ్ కుమార్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సచివాలయం వద్ద అధికారుల సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించి అక్కడ తాగునీరు,ఆహారం, మరుగుదొడ్లు వంటివి వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని వివిధ టాస్క్ లు కేటాయించిన అధికారులను వీరపాండ్యన్ ఆదేశించారు.ఈనెల 30వ తేదీన రిహార్సల్ ఉంటుందని, తదుపరి ఎస్పిజి రిహార్సల్స్ ఉంటుందని పేర్కొన్నారు. ప్రధాని సభకు వచ్చే ప్రజలందరికీ పూర్తి స్థాయిలో ఆహారం అందించడం జరుగుతుందని ఇందుకు సంబంధించి ఆయా పార్కింగ్ ప్రాంతాల్లో సరిపడా కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంకా పలు ఏర్పాట్లకు సంబంధించి ఆయా నోడలు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈసమావేశంలో అదనపు డిజిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని సభకు 100 మందికి పైగా వివిఐపిలు, 15 మంది వరకు ఎంపిలు, 5వేల మంది వరకు విఐపిలు రానున్నారని అందుకు అనుగుణంగా పార్కింగ్ ఇతర ఏర్పాట్లు చేయాలని సూచించారు.పార్కింగ్ ప్రాంతంలో నిరంతరం మైక్ అనౌన్స్మెంట్ చేసే ఏర్పాట్లు చేయాలని సూచించారు. గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ డ్యూటీ పాస్లుకు సంబంధించి ఆయా శాఖలు వెంటనే జాబితా ఇవ్వాలని కోరారు. ఇంకా ఈసమావేశంలో ఐజి శ్రీకాంత్,గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, సియం త్రివిక్రమ్ వర్మ,పలువురు పోలీసు ఉన్నతాధికారులు, నోడలు అధికారులైన పలువురు ఐఏఎస్,ఐపిఎస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడికి నిరసనగా గుంటూరులో కొవ్వొత్తుల ప్రదర్శన



**గుంటూరు, మేజర్ న్యూస్ :** కాశ్మీర్ పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడిని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి , రాష్ట్ర టెక్నాలజీస్ సర్వీస్ సంస్థ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ శనివారం ఖండించారు. ఇది దారుణమైన చర్యగా అభివర్ణించారు. కార్యాలయంలో ఉగ్రదాడిలో మరణించిన మృతులకు సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఏర్పాటు చేసిన కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ . పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండ దేశం మొత్తాన్ని కన్నీటి సంద్రంలో ముంచిందన్నారు.ఈ దాడిలో 28 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అన్నారు. ఉగ్రవాద దాదులకు కచ్చితంగా భారత ప్రభుత్వం సమాధానం చెబుతుందని అన్నారు. 140 కోట్ల జనాభా ఈ ఉగ్ర దాడి వ్యతిరేకంగా కలిసికట్టుగా భారత ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. కాల్పుల్లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అన్నారు. దాడిలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని మన్నవ మోహనకృష్ణ తెలిపారు.

## మృతి చెందిన గొట్టిపాటి సుబ్బమ్మ భౌతికకాయాన్ని సందర్శించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట పట్నంలోని 33 వార్డుకు చెందిన గొట్టిపాటి వెంకటేశ్వరావు మాతృ మూర్తి అయినా గొట్టిపాటి సుబ్బమ్మ మరణించిన విషయం తెలుసుకున్న భౌతికకాయానికి మాజీ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పూల మాల వేసి, నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఆయన వెంట 33 వ వార్డు ఇంచార్జి



మద్రిపూడి రాంబాబు కుప్పలా శ్రీను కోటేశ్వరరావు , అల్లా మణికంఠ రెడ్డి , కంచర్ల హనుమంతరావు , పల్నాడు జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షుడు 30 వార్డ్ మాజీ కౌన్సిలర్ షేక్ రెహమాన్ మరియు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన అమర్తపూడి మల్లేశ్వరావు భౌతికకాయాన్ని సందర్శించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట పట్నంలోని 05 వార్డుకు చెందిన అమర్తపూడి మల్లేశ్వ రావు భౌతికకాయానికి మాజీ శాసనస భ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి, నివాళులర్పించి ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట కుక్కల పౌలు, పంగా లూరి విజయ్ కుమార్ , కొండపాటూరి నాగేశ్వరావు,



శిక కోటేశ్వరరావు, కాల్వ సురేష్, కాల్వ రమేష్, పచ్చిగొండ్ల మార్క్ ,పల్నాడు జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షుడు 30 వార్డ్ మాజీ కౌన్సిలర్ షేక్ రెహమాన్ సుభాని మరియు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన**

# డా.చింతలపూడి అశోక్ కుమార్



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : గురజాల నియోజకవర్గంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన వైయస్ఆర్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్" చింతలపూడి అశోక్ కుమార్, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ లాయర్ దారా చెన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాలను సాధించేవరకు ఇలానే విద్యను అభ్యసించాలని చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ అధినేత డాక్టర్. చింతలపూడి అశోక్ కుమార్ తెలిపారు. పట్టణంలోని పల్నాడు హాస్పిటల్ నందు గురజాల నియోజకవర్గంలో పిడుగురాళ్ల, మాచవరం, దాచేపల్లి, గురజాల మండలాలలో పదో తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా పల్నాడు హాస్పిటల్ అధినేత డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ చిన్నతనం నుంచే లక్ష్యాల వైపు విద్యార్థులు నడవటం అభినందించిన తగ్గ విషయం అని తెలిపారు. గవర్నమెంట్ స్కూలులో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారని ఆయన తెలియజేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన వారందరినీ గురజాల నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున, చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ తరఫున అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ లాయర్ ధారా చెన్నయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు, చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## నిబంధనలకు వ్యతిరేకంగా నడిచే కళాశాలలపై చర్యలు తీసుకోవాలి- ఎస్ఎఫ్ఐ డిమాండ్

గుంటూరు మేజర్ న్యూస్,:

కార్పోరేట్, ప్రైవేట్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కళాశాలలు నడిపేవారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ జుబేర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ మాట్లాడుతూ ఏప్రిల్ 23న రాష్ట్ర ప్రభుత్వం కాలేజిలకు సెలవులు ప్రకటించింది. కాని కొన్ని ప్రైవేటు, కార్పోరేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలను నడుపుతూ ఎంతో మంది విద్యార్థులను మాదసికంగా ఇబ్బంది పెడుతున్నారు. ఇప్పుడే సిలబస్ ప్రారంభిస్తామని, మీరు గాని రాకపోతే మళ్ళీ సిలబస్ భోధించమని కావున మార్కులు తగ్గుతాయని విద్యార్థులపై వత్తిడి చేస్తున్నారు. ఇలాంటి (ప్రైవేటు, కార్పోరేట్ యాజమాన్యాలపై చర్యలు



తీసుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ సమీర్, నగర కార్యదర్శి యశ్వంత్, నగర ఉపాధ్యక్షులు సౌమ్య, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## జిఎంసి మేయర్ ఎన్నిక సందర్భంగా సోమవారం పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్ రద్దు

**- కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగర పాలక : సంస్థ,మేజర్ న్యూస్**



ఈనెల 28న (సోమవారం) గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ ఎన్నికకు ఎన్నికల సంఘం ఇచ్చిన నోటిఫికేషన్ మేరకు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికలు జరుగనున్నాయని, ఎన్నికల సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్) కార్యక్రమాలను రద్దు చేయడం జరిగిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు పిజిఆర్ఎస్, డయల్ యువర్ కమిషనర్ రద్దు అంశాన్నిగమనించి సహకరించాలని కోరారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగర పాలక సంస్థ కాల్ సెంటర్ 0863-2345103 పిర్యాదు చేయవచ్చునన్నారు.

## గంజాయి మరియు డ్రగ్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటుచేసిన ఎక్సేంజ్ సీఐ వెంకటేశ్వర్లు





**ఈపూరు మేజర్ న్యూస్**

వినుకొండ నియోజకవర్గం లోని ఈపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన మద్యపానము గంజాయి మరియు డ్రగ్స్ వల్ల జరిగే దుష్ఫలితాలు మరియు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం ఈపూరు బస్టాండ్ సెంటర్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్చేంజి సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇవి సేవించడం వల్ల ఆరోగ్యము చెడిపోవడమే కాకుండా మధ్యము సేవించు వాహనాలు నడపటం వల్ల వాహనాలు నడిపిన వాళ్లకి ఎదురొచ్చే వాళ్లకి ప్రమాదాలు జరుగుతాయని ఇలా మద్యం తాగి వాహనాలు నడపటం వల్ల వాళ్ళ కుటుంబం రోడ్డున పడుతుందని తెలియజేశారు ఇది సేవించి వాహనాలు నడపరాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి అందరి చేత ప్రతిజ్ఞ చేయించి వారందరికీ వీటిపైన అవగాహన వచ్చే విధంగా వారికి వివరించారు ఈ కార్యక్రమంలో ప్రజలతో ఎక్స్చేంజి సీఐ గంజాయి రహిత సమాజంగా కావాలని కోరారు.

# బిషప్ పినపాటి జాన్ పాల్‌కు డాక్టరేట్





**తెనాలి, మేజర్ న్యూస్**

తెనాలి మారిస్‌పేటలోని రాక్ గాస్పెల్ చర్చి సంఘ కాపరి బిషప్ పినపాటి జాన్‌పాల్ గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. అమెరికాలోని ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ థియోలాజికల్ అక్రెడిటేషన్ సంస్థ గుర్తింపు పొందిన బెంగళూరులోని న్యూ విజ్డమ్ బైబిల్ కళాశాలలో శనివారం జరిగిన స్నాతకోత్సవంలో ఆయనకు కళాశాల యాజమాన్యం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఫేవర్ ది హెల్ప్‌లెస్ మిషన్ పేరిట సేవా సంస్థను స్థాపించి మూడు దశాబ్దాలకుపైగా వాక్యపరిచర్య, సామాజిక సేవా కార్యక్రమాలను జాన్‌పాల్ తెనాలి కేంద్రంగా నిర్వహిస్తున్నారు. పలు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పలు వద్దాశ్రమాలు, అనాథాశ్రమాలు నిర్వహిస్తున్నారు. తెనాలి యునైటెడ్ పాస్టర్స్ అండ్ గాస్పల్ వర్కర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులుగాను ఆయన ఎనలేని సేవలు అందించారు. బిషప్ జాన్‌పాల్‌కు డాక్టరేట్ రావడంపై పట్టణ ప్రముఖులు, పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు, రాక్ గాస్పెల్ చర్చి సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## డిపి ఆర్ సి భవన నిర్మాణ పనులను పరిశీలించిన జడ్పీ చైర్మన్ క్రిస్టినా

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**

గుంటూరులోని గుంటూరు జిల్లా పరిషత్ స్థలంలో నిర్మాణంలో ఉన్న జిల్లా డిపిఆర్సి భవన సముదాయాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెరహెని క్రిస్టినా శనివారం సాయంత్రం సందర్శించారు. అక్కడ జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు . త్వరితగతిన నిర్మాణ పనులు జరగాలని ఆమె సూచించారు. రెండు కోట్ల ప్రభుత్వం నిధులతో ఈ నిర్మాణం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. పంచాయతీరాజ్ కు సంబంధించిన ప్రజాప్రతినిధుల కు ఈ భవనం ఉపయోగపడనుంది. భవనాన్ని సందర్శించిన వారిలో జిల్లా పరిషత్ చైర్మన్ తో పాటు డి.ఈ .భాను ప్రసాద్ ఓ ఎస్ డి శివన్నారాయణ సిబ్బంది ఉన్నారు.



## అపరిష్కృత సమస్యలకు ప్రజాదర్బార్‌ని సద్వినియోగం చేసుకోవాలి: చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్**

ప్రజాదర్బార్ సందర్భంగా ప్రజలకు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపు ప్రజలకు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్‌ను సద్వినియో గం చేసుకోవాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వచ్చే వారం నుంచి ప్రతిశుక్రవారం వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్‌విప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ ఉంటుందని, తానే ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన ప్రకటించారు. వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్ సందర్భంగా ఈ మేరకు వెల్లడించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను నేరుగా విన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ చర్యలు తీసుకునే దిశగా ఆదేశాలు జారీ చేశారు. వివిధ అంశాలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వీటన్నింటినీ పరిశీలించి, పరిష్కారాలు సూచించామన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి అధికారులు, ఉద్యోగులు చొరవ చూపాలని కోరారు. ప్రజాదర్బార్ ఉన్నది ప్రజాసమస్యల పరిష్కారానికే అని, ఆ విషయం గమనించి ప్రజలు సంతోషంగా ఉండేలా అధికారులు చొరవ తీసుకుని పనిచేయాలన్నారు. ఆ దిశగా ప్రభుత్వ యంత్రాంగం ముందుండేలా చూడాలని కలెక్టర్‌ను కూడా కోరామన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే అందరి ఏకైక అజెండా



కావాలన్నారు. ప్రజాదర్బార్ నుంచి వచ్చే ప్రజల వినతులను పెడచెవిన పెట్టిన వారి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలవరం-బనకచర్లలో భాగంగా బొల్లాపల్లి వద్ద వచ్చే జలాశయంతో నియోజకవర్గం కరవు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

అయిదేళ్లు పాటు ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయకుండా, ఒక్క ఎకరాకు నీరివ్వకుం డా రైతులకు తీరని ద్రోహం చేసిన పార్టీ వైకాపా మండిపడ్డారు. రైతుల ఆర్థిక పురోగతికే ముఖ్యమంత్రి చంద్రబాబు నదుల అనుసంధానం లక్ష్యం పెట్టుకున్నారని, బొల్లాపల్లి రిజర్వాయర్ వచ్చి పల్నాడు కరవు తీర్చడం ఆయనే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీను రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## 30న జాబ్ మేళపై అవగాహన సదస్సు

### మే 15 లోపు 50 కంపెనీలతో జీఎంసీ సంయుక్త జాబ్ మేళా

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**



స్మార్ట్ టెక్స్, జిఎంసి ఆధ్వర్యంలో మే 15వ తేదీలోపు నిర్వహించనున్న గుంటూరు మెగా జాబ్ మేళాకు ఈ నెల 30 (బుధవారం) స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో తుది అవగాహన సదస్సు జరుగుతుందని, రిజిస్ట్రేషన్ చేసుకున్న నిరుద్యోగ యువత తప్పనిసరిగా హాజరు కావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్ టెక్స్, జిఎంసి ఆధ్వర్యంలో జిల్లాలో 10వ తరగతి పైన చదివిన నిరుద్యోగ యువతకు వారి అర్హతకు తగిన విధంగా ఉండేలా షుమారు 50 కంపెనీల నుండి ఉద్యోగాలు అందించేలా మే 15వ తేదీలోపు గుంటూరు మెగా జాబ్ మేళాని బృందావన్ గార్డెన్స్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించ నున్నామన్నారు. ఐటి, నాన్ ఐటి, బ్యాంకింగ్, ఫార్మసీ, నర్సింగ్ రంగాల్లోని వివిధ కంపెనీలు నిర్వహించే ఉద్యోగాల కల్పనకు, ఈ నెల 30న శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఉదయం 9 నుండి వర్క్ షాప్ జరుగుతుందన్నారు. జిల్లాలో ఆసక్తి కల్గిన నిరుద్యోగ యువత తమకు అందుబాటులోని వార్డ్ సచివాలయంలో క్యూఆర్ కోడ్ లేదా సచివాలయ ఎడ్యుకేషన్, డేటా ప్రాసెసింగ్ సెక్రెటరి ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

# ముగిసిన డేటా సైన్స్ సదస్సు

పెదకాకాని,మేజర్ న్యూస్ :-డేటా సైన్స్ సదస్సు రెండవ రోజు కార్యాచరణ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం, సమాప్తి సభ ఘనంగా నిర్వహించబడింది.మొదటి సెషన్‌లో ప్రధాన అతిథి ఆచార్య అలి హుస్సేన్ డేటా సైన్స్ ప్రక్రియ", "డేటా కన్వర్షన్" పై సవివరమైన ఉపన్యాసం అందించారు. డేటా సేకరణ నుంచి విశ్లేషణ వరకూ జరిగే దశలను స్పష్టంగా వివరించడమే కాక, డేటా ప్రాసెసింగ్ లో కన్వర్షన్ యొక్క కీలకపాత్రను కూడా వివరించారు.రెండవ సెషన్‌లో ప్రముఖ ట్రైనర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ ( ఎన్ ఎల్ పి), జనరేటివ్ ఎ ఐ (జనరేషన్ ఏ%×%), మెషిన్ లెర్నింగ్ ( ఎంఎల్) డేటా సైన్స్ రంగంలో నూతనంగా అభివృద్ధి చెందిన సాంకేతికతలపై విశ్లేషణాత్మకంగా శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా, డేటా సైన్స్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు గురించి విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు.ఈ రెండు సెషన్లు విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో, కెరీర్ దిశగా మార్గదర్శనాన్ని అందించడంలో ప్రత్యేక ప్రాధాన్యత



సంతరించుకున్నాయి.ఈ కార్యక్రమంలో , ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. సిద్ధయ్య గారు, అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డా. చంద్రమౌళి గారు, డా. గోపీకృష్ణ గారు, వర్క్‌షాప్ కన్వీనర్ డా. వి. బాలాజీ గారు, ట్రెజరర్ శ్రీ పి. యుగంధర్ రెడ్డి, సి ఎస్ ఈ %డ% ఏఐఎంఎల్ కో-ఆర్డినేటర్ డా. యు. సతీష్ కుమార్ గ,డి ఎస్ %డ% సి వై కో-ఆర్డినేటర్ డా. కె. చైతన్య, అధ్యాపకులు కె. పృథ్వీ రాజు , స్వప్న , ఇతర విభాగ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్ర వాద చర్యలను ఖండిస్తూ నరసరావుపేటలో నిరసన

**నరసరావుపేట మేజర్ న్యూస్:** నరసరావుపేట మార్కెట్ సెంటర్ లో, జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద చర్యలను ఖం డిస్తూ నరసరావుపేటలో శనివారం ముస్లింలు నిరసన కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా, ఎం హెచ్ పి స్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ వలి మాట్లాడుతూ, ఉగ్రవాదానికి మత లేదు అని అది ఏ రూపంలో వున్న దానిని కుక్కటివేళ్లతో సహా తీసివేయా లని ఆయన కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, పాకిస్తాన్ లాంటి దేశలు ఉగ్రవాధులను తయారు చేసి మన దేశంలో అలజడి సృష్టించాలని చూస్తోందన్నారు. మన దేశంలో పాకిస్తాన్ ఆటలు సాగవు అని తెలిపారు, ఉగ్రవాదుల చేతులలో అమరులైన కుటుంబలను కేంద్రం ఆదుకోవాలని తెలిపారు కశ్మీర్ ప్రజల ధర్యసాహసలను కొనియాడారు,, కేంద్రప్రభుత్వ, తీసుకునే ఎటువంటి చర్యలు అయినా మేము కేంద్రం తోనే ఎక్కభావిస్తాం అని అన్నారు, ఈ కార్యక్రమం లో, ఎం హెచ్ పి స్ రాష్ట్ర కార్యదర్శి స్ కె మాబు సుభాని, జిల్లా అధ్యక్షులు రఫీ జిల్లా కార్యదర్శి ఖాసీం పీరా ఇమాంసా, ఖాజా మున్నా మస్తాన్ మేస్త్రి, అజమాల్, ఖాజా, జిక్రియ, బాషు, అబూబాకర్ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు, అంబేద్కర్,సుభాని సయ్యద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.చదలవాడ

**నరసరావుపేట, మేజర్ న్యూస్**

హైదరాబాదు నుండి చీరాల వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురైంది.ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న నరసరావుపేట ఎమ్మెల్యే ఎమ్మెల్యే డా"చదలవాడ. అరవింద బాబు గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు నరసరావుపేట శివారు ప్రాంతం శాంతి నగర్ నందు శనివారం తెల్లరుజామున హైదరాబాద్ నుండి చీరాల వెళ్తున్న ప్రైవేటు బస్సు అదుపుతప్పి రోడ్డు ప్రమాదం జరిగింది విషయం తెలుసుకున్న నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని ఎమ్మెల్యే డా"అరవింద బాబు రావిపాడు టీడీపీ కూటమి నాయకులతో కలిసి సహాయక



చర్యలు చేపట్టారు ఎమ్మెల్యే జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు డిఎస్పీ నాగేశ్వరావు క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు అనంతరం ఎమ్మెల్యే లింగంగుంట్ల ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యలకు ఆదేశించారు సంఘటన గురించి ఫోన్ కాల్ ద్వారా హెూమ్ మంత్రి అనిత,ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు,జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్,జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్,పార్టీ నాయకులు అడిగి తెలుసుకున్నారని తెలిపారు.



# ముటుకూరులో పేకాట ముఠాపై పోలీసుల ఉక్కుపాదం

- 12 మంది అరెస్ట్..!
- రూ.23,712 నగదు స్వాధీనం..!!



**దుర్గి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా, దుర్గి మండలం, ముటుకూరు గ్రామంలో అక్రమ పేకాట అడ్డాలను పోలీసు శాఖ గర్జించి కొట్టింది. విశ్వసనీయ సమాచారం మేరకు, దుర్గి ఎస్సై సుధీర్ కుమార్ నేతృత్వంలోని పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి పేకాటలో మునిగిపోయిన 12 మంది నిందితులను అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.23,712 నగదును సీజ్ చేశారు. సమాజాన్ని నాశనం చేసే అక్రమ కార్యకలాపాలను ఉపేక్షించేది లేదని, భవిష్యత్తులో మరింత కఠినంగా వ్యవహరించి పేకాట లాంటి నేరాలను వేళ్లతో సహా పెకిలించి పారేస్తామని ఎస్సై సుధీర్ కుమార్ స్పష్టం చేశారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాల్లో పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దుర్గి పోలీసుల ఈ చురుకైన చర్య గ్రామస్థుల్లో శాంతి భద్రతల పట్ల నమ్మకాన్ని పెంచింది.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీల నిర్వహణ





**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాసరావు ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు శనివారం అనగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా అసాంఘిక శక్తులను, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకుగాను పోలీసు అధికారులు, సిబ్బంది విస్తృతంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, సినిమా హాళ్లు, రెస్టారెంట్లు, షాపింగ్ మాల్, లాడ్జిలు, జన సంచార ప్రదేశాలలో తనిఖీలు మరియు ముఖ్య ట్రాఫిక్ కూడళ్ల వద్ద వాహనల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అంతట పోలీసులు ప్రతి ప్రదేశంను మరియు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేసి అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ వారి వివరాలపై ఆరా తీశారు. ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సి.సి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పోలీసు అధికారులు సూచించారు.





## తాడేపల్లి లాడ్జిలు, హెూటళ్లలో పోలీసుల తనిఖీలు

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి తాడేపల్లిలో శనివారం పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. తాడేపల్లి సిఐ కళ్యాణ్ రాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పట్టణంలోని పలు లాడ్జిలు, హెూటల్స్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కళ్యాణ్ రాజు మాట్లాడుతూ... గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ సూచనల మేరకు తాడేపల్లి పట్టణంలో లాడ్జిలు, హెూటళ్లలో తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. లాడ్జిల్లో ఉన్న రిసెప్షన్లతో మాట్లాడి ఎవరెవరు వస్తున్నారో, వెళుతున్నారో అనేక విషయాలపై రిజిస్టర్లను పరిశీలించడం జరిగిందని , అదేవిధంగా లాడ్జి రూమ్స్ లో ఉన్న వ్యక్తులతో మాట్లాడి ఎక్కడి నుంచి వచ్చారనే వివరాలు అడిగి తెలుసు కున్నట్లు తెలిపారు. భద్రతా చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు సీఐ కళ్యాణ్ రాజు తెలిపారు.





# ఏపీ సీఐఐ వైస్ చైర్మన్ ఎస్ నరేంద్ర కుమార్

**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ సీఐఐ వైస్ చైర్మన్ ఎస్. నరేంద్ర కుమార్ అన్నారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం పారిశ్రామికవాడను శనివారం ఆయన సందర్శించి గోశాల ఆవరణలో ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఏపీ సీఐఐ వైస్ చైర్మన్ ఎస్. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలోని యర్రబాలెం పారిశ్రామిక వాడ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను వృద్ధి చేయాలని ప్రయత్నం చేస్తుందని అన్నారు. దానికోసం ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. సీఐఐ విజయవాడ జోన్ వైస్ చైర్మన్ నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమల పాత్ర ఎంతో కీలకం అన్నారు. అసోసియేషన్ కార్యదర్శి సీతారామ శర్మ మాట్లాడుతూ యర్రబాలెం ఎస్టేట్ లో మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదురు అవుతున్నాయని అన్నారు. సమావేశం లో అసోసియేషన్ అధ్యక్షులు సరికొండ రామరాజు, అశోక్, అజయ్ బాబు, రావెల శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, శ్రీనివాసరావు, ధర్మారెడ్డి, వెంకట్, జీఎస్ రాజు, రతన్ లాల్, రమణ,ముని,తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలను నిరూపించిన ప్రజలకు తెలియజేసిన ఈపూర్ ఎస్ఐ ఉమామహేశ్వరరావు



**ఈపురు మేజర్ న్యూస్ :** ఈపురు పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మరాజు పల్లి తండాలో రెండు గ్రూపులు గొడవపడి పోలీస్ స్టేషన్ నందు కేసులు పెట్టుకున్నారు దానిమీద వారి పై ఈపూరు పోలీస్ స్టేషన్ నందు కేసులు నమోదు అయినవి. ఈపూరు ఎస్ఐ ఉమామహేశ్వరరావు వారిరువురిని పోలీస్ స్టేషన్కు పిలిపించి వారు మరల గొడవలు పడకుండా ఉండే విధంగా బౌండర్ చేయడం జరిగింది. ఈరోజు మార్నింగ్ రమేష్ నాయక్ అనే అతను పురుగుల మందు తాగి హాస్పిటల్ నందు అడ్మిట్ అయినట్టు ఈపురు పోలీస్ స్టేషన్ కి ఇంటిమేషన్ రావడం జరిగింది దానిమీద ఎస్ఐ ఉమామహేశ్వరరావు హాస్పిటల్ కి వెళ్లి రమేష్ నాయక్ యొక్క స్టేట్మెంట్ రికార్డ్ చేయడం జరిగింది. అతను ఇచ్చిన స్టేట్మెంట్ ప్రకారం వారి గ్రామంలోని సురేష్ నాయక్ తో గొడవ ఉన్నట్లు దానిమీద ఈపురు పోలీస్ స్టేషన్లో కేసులు రిజిస్టర్ అయినట్లు ఆ కేసులు రాజీ నిమిత్తము రమేష్ నాయక్ సురేష్ నాయక్ కాళ్లు పట్టుకుని బతిలాడినట్లు దానిని సురేష్ నాయక్ ఊరంతా చెబుతున్నట్లు నేను అట్లాగ చేయకపోయినా కూడా నా మీద అలా చెబుతున్నాడని మనస్తాపం చెంది పురుగుల మందు తాగినట్టు స్టేట్మెంట్ ఇచ్చినాడు అలాగే అతని యొక్క వాంగ్మూలాన్ని వీడియో కూడా రికార్డ్ చేయడం జరిగింది కానీ ఈరోజు మార్నింగ్ కొంతమంది రాజకీయ నాయకులు సదరు రమేష్ నాయక్ ని ఈపూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు పరామర్శించి పోలీసులు కొట్టడం వలన ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లు పోలీసులు విపరీతంగా కొడుతున్నట్లు చెప్పినట్లు ప్రచారం చేసినారు దీనిలో ఎటువంటి వాస్తవం లేదు మేము ఇరువర్గాలపై కేసులు రిజిస్ట్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నాము.

## చల్లా పవన్ కళ్యాణ్‌ను అభినందించిన ఎంపీ లావు కృష్ణ దేవరాయలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** అత్యుత్తమ ప్రతిభ కనబరచి సివిల్స్ లో మెరిసి 146వ ర్యాంక్ సాధించిన పెదకూరపాడు నియోజకవర్గం, అచ్చం పేట మండలం, రుద్రవరం గ్రామానికి చెందిన చల్లా పవన్ కల్యాణ్ ని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణ దేవరాయలు గారు అభినందించారు. రుద్రవరం గ్రామానికి చెందిన రమేష్, భువనేశ్వరి దంపతుల కుమారుడు పవన్ కళ్యాణ్ ఉత్తమ ప్రతిభతో సివిల్ సర్వీసెస్ కు ఎంపిక అయ్యారు, ఈరోజు గుంటూరులో ఎంపీ ని కలవగా వారిని సన్మానించారు. మంచి ర్యాంకు సాధించి పవన్ కళ్యాణ్ పల్నాడు ప్రాంతానికి, కనిపించిన తల్లిదండ్రులకి గర్వకారణంగా నిలిచారని ప్రశంసిస్తూ, ప్రజలకు మంచి సేవలు అందించాలని ఎంపీ ఈ సందర్భంగా సూచించారు.

## ట్రాఫిక్ పోలీసులకి ఉచిత మజ్జిగ పంపిణీ చేసిన - ఎమ్మెల్యే అరవింద్ బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు శనివారం హెచ్ టివి న్యూస్ మెట్రో శ్యామ్ దాతల సహకారంతో పట్టణంలోని ట్రాఫిక్ పోలీసులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఎండాకాలం దృష్ట్యా మెట్రో శ్యామ్ దాతల సహకారంతో రెండు నెలలపాటు మూడుపూటల మజ్జిగ ప్యాకెట్లు ట్రాఫిక్ పోలీస్ వారికి అందిస్తామని చెప్పటం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాగసరపు సుబ్బరాయ గుప్త, కపిలవాయి విజయ్ కుమార్, ఎస్.కె.జిలాని మాలిక్, వనమా సాంబశివరావు, తాళ్లూరి సత్యనారాయణ, బత్తుల మురళి, వెల్లంపల్లి కేశవరావు,చింతిరాల మీరయ్య,గోదా రమేష్,వి.రవి ట్రాఫిక్ సిఐ లోకనాథం ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు

### పల్నాడు జిల్లా కలెక్టర్ వెల్లడి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ప్రతి నెల నాలుగో శనివారం నాడు ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నారు. ఈ నెల నాలుగో శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందించి సమస్యలను తెలియజేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదులను అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. నాలుగో శనివారం నాడు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారుగా 34 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో వెనుకబడిన వర్గాలు వారి సమస్యలకోసం ప్రత్యేకం గా చోరవ తీసుకోని ప్రతి నెల నాలుగువ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశం ప్రజలు ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన సూర్య చంద్రం జెట్టిబోయిన అనే విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ శనివారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " సూపర్‌హైడ్రోఫోబిక్ పోరస్ కోఆర్డినేషన్ పాలిమర్స్ (పీసీపీఎస్) అండ్ నానో%-%షీట్ పీసీపీఎస్ ఫర్ గ్యాస్ స్టోరేజ్ అండ్ ఎలక్ట్రోకెమికల్ వాటర్ స్ప్లిట్టింగ్" అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలిపారు. ఈయనకు యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ కోయ ప్రభాకర రావు గైడ్‌గా వ్యవహరించారని పేర్కొంది. విద్యార్థి తన పరిశోధనలో భాగంగా మొత్తం 6 ఎస్‌సీఐఈ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసారు. పీహెచ్‌డీ పట్టా పొందిన సూర్య చంద్రం జెట్టిబోయినను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# సంస్కరణలతో అంతర్జాతీయ వాణిజ్యానికి ఊతం





### -ఏపి ఎంఎస్ఎంఈ డీసి చైర్మన్ తమ్మిరెడ్డి వెల్లడి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు అంతర్జాతీయవాణిజ్యానికి ద్వారాలు తెరిచిందని ఏపీ ఎంఎస్ ఎంఈడి సి చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ అన్నారు. విజయవాడ నోవాటెల్ హొటల్ నందు జరుగుతున్న రివర్స్ బయ్యర్స్, సెల్లర్స్ మీట్ ముగింపు సమావేశం జరిగింద. సమ్మిట్ లో విదేశీ కొనుగులు దార్లతో శివశంకర్ మమేకమైయారు. అనంతరం సమావేశా న్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారతీయ ఉత్పత్తులు ప్రపంచ దేశాల్లో నాణ్యతకు పేరుగాంచాయన్నారు.ఎంఎస్ఎంఈ అభివృద్ధి సంస్థ అమ్మకందార్లు, కొనుగోలుదార్ల మధ్య అంతరాలు తగ్గించే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా బయ్యర్స్ సెల్లర్స్ మీట్స్ నిర్వహించేందుకు ప్రణాళికలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా విదేశీ బయ్యార్లతో కొత్తగా 52ఎంఓయులు కుదరడం తార్కాణంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.జరిగిన 52 ఒప్పందాల్లో 40%మంది కొత్త ఇండస్ట్రీయలిస్టులుడడం శుభపరిణామమన్నారు. విదేశీ కొనుగోలు దార్లతో వాణిజ్యం చేసే క్రమంలో అమ్మకందార్లు ఆయా దేశాల వాణిజ్య చట్టాల పై అవగాహన పెంపొందించుకొని వాటి కనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. వారితో స్నేహ పూర్వక వాతావరణంలో సంభాషించి వారి నమ్మకాన్ని చూరగోనాలని చెప్పారు.ఇరువురు నిర్దేశించుకున్న కాలంలో శాంపిల్స్ సకాలంలో పంపాలని అమ్మకందార్లకు పలు సూచనలు చేశారు. దేశీయ అమ్మకందార్లు, విదేశీ కొనుగోలుదార్లకు ఏమైనా సమస్యలుంటే వాటి పరిష్కారానికి ఎమ్మెస్ ఎన్ ఈ వన్ పేరుతో వెబ్సైట్ త్వరలో అందుబాటులోకి రానుందన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్ పోర్ట్స్ ఆర్గనైజేషన్ (ఎఫ్ ఐ ఈ డి) సదరన్ రీజియన్ డైరెక్టర్ జనరల్ డైరెక్టర్ ఉన్నికృష్ణన్ , ఏపీ ఎంఎస్ ఎంఈడి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గుర్రాల సుదర్శన్ బాబు, ఎఫ్ ఐ ఈ డిఏడి రఘునాథ్ బాబు, దేశీయ అమ్మకందార్లు, వివిధ దేశాలకు చెందిన కొనుగోలుదార్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధి శ్రామికుల వేతనాలు రూ.300 పైనే అందేలా పనులు చేపట్టండి : కలెక్టర్ అరుణ్



**నరసరావు పేట, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉపాధి హామీ శ్రామికుల సగటు వేతనం రూ.300 పైనే ఉండేలా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రోజుకు 90 వేల శ్రామికులకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా నిర్దేశించగా సగటున 50 శాతం మంది మాత్రమే ఉపాధి పొందుతున్నారన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏపీఎం లు ఉపాధి కల్పనలో రోజు వారీ లక్ష్యాలను చేరుకునేలా కృషి చేయాలన్నారు. జిల్లాకు మంజూరైన 6500 ఫారం పాండ్లకు గానూ 2,200 ఫారం పాండ్ల నిర్మాణానికి అనుమతులు పొందాల్సి ఉందన్నారు. ఇప్పటికే అనుమతులు పొందిన 4,341 పాండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. దాదాపు 12,000 కి.మీ మేరకు కాల్వల పూడిక తీత పనులు, 553 చెరువుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్వో మురళి, జిల్లా అటవీ అధికారి కృష్ణ ప్రియ, డ్వామా పీడీ సిద్ధ లింగ మూర్తి, డీఆర్డీఏ పీడీ ఝాన్సీ రాణి, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఖ... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

- పి. బాలు (చిన కొండయ్య) — బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
- జి.శ్రీనివాసరావు — గుంటూరు జిల్లా ఇన్‌చార్జి — సెల్ : 9959426987
- ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) — స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
- ఎం.ఏడుకొండలు — సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి — సెల్ : 9030880455
- జి.హిరన్మాయి(కన్నల్) — నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
- చెట్టిపోగు కాశి — దాచేపల్లి రిపోర్టర్ — సెల్ : 9963343327
- శేషగిరి రాజు — మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి — సెల్ : 8341408201
- వై.ఏసుబాబు — గురజాల ఆర్సీ ఇన్‌చార్జి — సెల్ : 9701250872
- బి.పూర్ణచంద్రరావు — సత్తెనపల్లి రిపోర్టర్ — సెల్ : 9866246951
- చెవుల రంగారావు — మెడికల్ రిపోర్టర్, గుంటూరు — సెల్ : 9490544635
- యం.కృష్ణ — మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి — సెల్ : 9393309149
- వి.రవికుమార్ — తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి — సెల్ : 99083 38200
- డి. చైతన్య — వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి — సెల్ : 9381968453
- ఎస్.కె.రఫీ — చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి — సెల్ : 99493352147
- జి.ఏలియా — ముప్పాళ్ళ రిపోర్టర్ — సెల్ : 9392231959
- బి.సాంబశివరావు — రాజుపాలెం రిపోర్టర్ — సెల్ : 9949382676
- రమేష్ — దుగ్గిరాల రిపోర్టర్ — సెల్ : 9866782780
- ఎస్.వెంకటేశ్వర్లు — పెదకాకాని రిపోర్టర్ — సెల్ : 9948175840
- కె.నాగరాజు — రిపోర్టర్, గుంటూరు — సెల్ : 7799881000
- డి.రమేష్ — ఈపూరు రిపోర్టర్ — సెల్ : 9110734898
- పి.లక్ష్మీనారాయణ — నూజెండ్ల రిపోర్టర్ — సెల్ : 9666474953
- ఎస్.కె. రవూఫ్ — శావల్యాపురం రిపోర్టర్ — సెల్ : 7989434737
- అక్కిరెడ్డి — నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ — సెల్ : 9849134987
- లక్ష్మీనారాయణ — రెంటచింతల రిపోర్టర్ — సెల్ : 800079075
- వి.వెంకటరెడ్డి — బొల్లాపల్లి రిపోర్టర్ — సెల్ : 80191 99991
- పి.వెంకటేశ్వర్లు — దుర్గి రిపోర్టర్ — సెల్ : 8185815858
- టి.శ్రీకాంత్ — వెల్దుర్తి రిపోర్టర్ — సెల్ : 9912818723
- ఎస్.విజయభాస్కర్ — గుంటూరు రిపోర్టర్ — సెల్ : 9440822538
- షేక్ నాగూర్ — నకరికల్లు రిపోర్టర్ — సెల్ : 98489 26300
- ఎం.కోటేశ్వరరావు — మాచవరం రిపోర్టర్ — సెల్ : 6303775169
- సి.హెచ్.ప్రసాద్ — గుంటూరు సిటీ రిపోర్టర్ — సెల్ : 8125309319
- పి.ఆనంద్ — వినుకొండ రూరల్ రిపోర్టర్ — సెల్ : 8125125239
- జి.బాలాజీ — తాడికొండ రిపోర్టర్ — సెల్ : 9603424824
- రమేష్ — నరసరావుపేట రూరల్ రిపోర్టర్ — సెల్ : 7075942600
- తెల్ల రవీంద్రబాబు — గుంటూరు రిపోర్టర్ — సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.